# పాపులను ద్వేషించకు!

క్రోవి రామమోహన శాస్త్రి

“కనపడ్డ వాడికెల్లా ఏదో చెప్పడం, పదీ పరకా గుంజుకోవడం అడుక్కుతినడంలో ఓ పద్ధతిరా ఇలాంటి వాళ్ళకు... ముందు వీళ్ళను అదుపుచేస్తే గాని ఈ దేశం బాగుపడదు” అన్నాడు వాను సీరియస్‌గా.

“నాకు నా పెద్దలు నేర్పిన శాస్త్రాల పట్ల విశ్వాసం. దైవం పట్ల విశ్వాసం. నా వాక్కు అన్నా దైవం అన్నా సామాన్యులకూ అదే విశ్వాసమే! నీకు నీ సిద్ధాంతవేత్తలన్నా, వారి సిద్ధాంతాలన్నా అలాంటి విశ్వాసమే! విశ్వాసం మూఢమైనదైతే మన ఇద్దరికీ ఆ మాటే వర్తిస్తుంది. కాకపోతే నీది ఒక రకం, నాది మరొక రకం. అలాంటప్పుడు ఒక మూఢవిశ్వాసి మరో మూఢవిశ్వాసిని తిట్టిపొయ్యాల్సిన అవసరం ఏమిటి? ఆ అధికారం ఎక్కడనుంచి వచ్చింది? ఎవ రిచ్చారు?”

ఆయన వయస్సు అరవై అయిదు పైన ఉండొచ్చు. చాలా తీక్షమైన కళ్ళు. నిశ్చలంగా చూస్తున్నాడు. మోకాళ్ళ దాకా ఎగగట్టిన నీర్కావి పంచె, మాసికలు వేసిన సిల్కు ఉత్తరీయం - ఇవీ ఆయన ఒంటిమీదున్న దుస్తులు. బహుశా ఆ రెండూ ఒకనాడు మ రే రంగులోనో ఉండి ఉండొచ్చు. కాలగతిలో వెలిసిపోయినై. ఆయన కాళ్ళకి చెప్పులు లేవు. తీగలకీ, గుడ్డకీ సంబంధం లేని విచిత్ర స్థితిలో ఓ గొడుగు మాత్రం ఓ చంకన ఉంది. ‘ఎల్’ ఆకారంలో మడిచిన చేతికి తగిలించుకున్న ఓ గుడ్డసంచి దీనంగా వేలాడుతోంది మరో పక్కన. ఆయన మొహంమీద కందిగింజంత కుంకంబొట్టు.

“అవధాని అంటారు బాబూ నన్ను!” అన్నా డాయన.

చేతులు జోడించాడు మూర్తి. “గుర్తు పట్టలేకపోతున్నాను మిమ్మల్ని. క్షమించండి!” అన్నాడు కొంచెం సిగ్గుపడుతూ.

అవధాని నవ్వి - “ఎప్పుడైనా పరిచయం ఉంటేగా, బాబూ, గుర్తు పట్టేందుకు!” అన్నాడు.

మూర్తి ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

“పది నిముషాలు నిన్ను పరిశీలనగా చూశాక, నా మనసుకి కొన్ని విషయాలు తోచేయి నాయనా! చెప్పా లనిపించింది. నువ్వు అడగకపోయినా చెపుతున్నాను. ఏమీ అనుకోకు. రెండేళ్ళుగా ఆర్థికంగా చాలా చిక్కుల్లో ఉన్నావు. ఋణగ్రస్థుడివై బాధపడుతున్నావ్! అధికారుల చిన్న చూపువల్ల ఉద్యోగంలో పై మెట్టు ఎక్కలేకపోతున్నావు. ప్రస్తుతం నీ భార్య ఆరోగ్య పరిస్థితి కూడా బాగున్నట్టు లేదు. ఆమె నరాల సంబంధమైన వ్యాధితో బాధపడుతున్నట్లు తోస్తోంది. ఈ ఇబ్బందులన్నీ తీరటానికి మరో ఎనిమిది నెలలు పడుతుంది” అంటూ ఆగి గట్టిగా ఊపిరి పీల్చుకున్నాడు అవధాని.

అద్భుతం! కొన్ని నిముషాల ముందువరకూ త నెవరో, ఆయ నెవరో! కాని తన ముఖం చూసి తన పరిస్థితులన్నీ ఉన్నవి ఉన్నట్లు చెప్పగలగడం నమ్మశక్యం గాని నిజం అనుకున్నాడు మూర్తి. అన్నింటికన్నా ఆశ్చర్యం, తన భార్య నరాల జబ్బుతో బాధపడుతున్నదని డాక్టర్లు తేల్చి చెప్పిన విషయాన్ని అవధాని ఎలా చెప్పగలిగాడా అన్నదే!

ఇలా ఆలోచిస్తున్న మూర్తి మనసులో ఓ సందేహం కూడా తలెత్తింది. చెప్పినందుకు ఆయన ఏ మిమ్మంటాడో? పాతికో, ఏభయ్యో ఇమ్మంటే, ఆయన విద్యని గౌరవించి ఇవ్వటానికైనా జేబులో ఏడెనిమిది కన్న ఎక్కువ లేవు. ఏం చెయ్యాలో తోచక కళ్ళు అప్పగించి అవధానివైపు చూడసాగేడు మూర్తి.

“నేను చెప్పిన విషయాలు నిజమేనా, బాబూ?” అని ప్రశ్నించాడు అవధాని.

మూర్తి అప్రయత్నంగా తల పంకించేడు. ఓ అయిదు రూపాయల కాగితం తీసి ఆయనకి అందించాడు. అవధాని మూర్తినీ, అతని చేతివేళ్ళ మధ్య ఉన్న కాగితాన్నీ మార్చి మార్చి చూశాడు.

“దేని కయ్యా?” అన్నాడు.

“ప్రస్తుతం ఇంతకన్నా ఇచ్చుకునే అవకాశం లేదు అవధానిగారూ! ఆఫీసు నుంచి ఇంటికి వెళుతున్నాను గదా!” అన్నాడు మూర్తి మొగమాట పడిపోతూ.

“యాచన నా వృత్తి కాదయ్యా! ప్రతిఫలం ఆశించీ చెప్పలేదు నేను. జ్యోతిశ్శాస్త్రాన్ని క్షుణ్ణంగా చదివినవాణ్ణి. కారణం చెప్పలే ననుకో! కాని నీ ముఖం చూశాక నాకు తోచిన విషయాలు చెప్పా లనిపించింది. దాచుకోలేక చెప్పేశాను. అన్నట్లు మరో విషయం! నీకు నమ్మకం ఉన్నదో, లేదో నాకు తెలీదు. అయినా ఓ చిన్న సలహా ఇస్తున్నాను. ఓ మంచి రోజు చూసి





## దువ్వెన

ఉదయం
అద్దం ముందు చురకత్తిలా ఉన్న ఆ దువ్వెన
ఎన్ని కోట్ల శిరోజాల చిక్కు ముడులను విడదీసిందని!
అద్దం సాక్షిగా ఆ దువ్వెన
అనునిత్యం శిరోజాలను సింగారిస్తుంది!
ఎప్పుడూ నవ్వే మా చిట్టి తల దువ్వి
ఏడ్పించేది ఆ దువ్వెనే కదూ!

******

అందమైన కలలు కనే
కన్నె పిల్ల చేతిలోని ఆ దువ్వెన
స్వేచ్ఛా పావురంలా పై కెగరాలని ఉరక లేస్తుంది!
రోడ్ సైడ్ రోమియో చేతిలోని ఆ దువ్వెన
ఆమె అందమైన కొంటె చూపుల్ని చూడగానే
తటాలున నెత్తిపై ఎలా నాట్యం చేస్తుందని!
పిల్లల్ని కాన్వెంట్‌కు పంపే
అమ్మ చేతిలోని ఆ దువ్వెన
ఎంత హుషారుగా ఉంటుందని!

******

భర్తను ఆఫీసుకు పంపే
ఇల్లాలి చేతిలోని ఆ దువ్వెన
ఎంత మోజుగా పోజుగా ఉంటుందని!
తాతయ్య చేతిలోని ఆ దువ్వెన
ఆయన గంభీరమైన మీసాల్లోకి దూరి ఎలా
మెలి తిరిగిపోతుందని!
దువ్వెన లేంది పూట గడవని
ఆ ఎదురింటి వేశ్య చేతిలోని ఆ దువ్వెన
వాకిట్లో నిలబడి క్షణాల్ని ఎలా లెక్కపెడుతూ
ఉంటుందని!
చేప పిల్లలా ఆ దువ్వెన
సమస్త మానవాళి శిరోజాలలో సైతం ఈదుతుంది!
ఎంద రెందర్నో స్పృశించే ఆ దువ్వెన
స్వప్నాల్ని కంటూ వాళ్ళ చుట్టూ పరిభ్రమిస్తుంది!

******

అయితే -
దువ్వెనకు దూర మైం దెవరు?
దువ్వెనకు అందరూ దాసులే!
దువ్వెనకు అందరూ దోస్తులే!!

ఎస్. మజీద్

అమ్మవారికి అర్చనలు చేయించు, నాయనా! అన్ని విధాలా శుభం జరుగుతుంది. నీకు మనశ్శాంతి కలుగుతుంది" అన్నాడు అవధాని.

అప్పటిదాకా దూరంగా నిలబడ్డ వాను వాళ్ళని సమీపించి - "అయ్యా అవధానిగారూ! మావాడు ఆ అర్చనలు జరిపించేస్తే ఆవిడగారు ఆనందం పట్టలేక తన లోకంనుంచి దిగొచ్చేసి డబ్బు మూట లందించేసి అప్పుల బాధనుంచి విముక్తుణ్ణి చేసేస్తుం దంటారా?" అనడిగేడు హేళనగా.

అవధాని ఏమీ జవాబు చెప్పలేదు.

"వానూ! ఏం మాటల్రా?" అన్నాడు మూర్తి.

"ఉన్న మాటా, అనాల్సిన మాటా అంటున్నాన్రా! ఈయనగారు పాతిక్కో, ఏభైకో ఎందరు పెట్టేస్తుంటే కలగజేసుకోక తప్పలేదు మరి!" అన్నాడు వాను.

మూర్తి భయపడుతూ అవధాని వైపు చూశాడు.

ఆయన పెదవులమీద చెక్కుచెదరని చిరునవ్వు.

"కనపడ్డ వాడికల్లా ఏదో చెప్పడం, పదీ పరకా గుంజుకోవడం అడుక్కు తినటంలో ఓ పద్ధతిరా ఇలాంటి వాళ్ళకి. ముందు వీళ్ళని అదుపు చేస్తే గాని ఈ దేశం బాగుపడదు" అన్నాడు వాను సీరియస్‌గా.

"చూడు బాబూ! నేను నీ స్నేహితుణ్ణి బలవంతం చెయ్యడం లేదయ్యా! నమ్మకం ఉంటేనే చేయించ మన్నాను" అని, మూర్తి వైపు తిరిగి - "మొదట ఆ పూజ కయ్యే ఖర్చులు నీ దగ్గర తీసుకుని నేనే చేద్దా మనుకున్నాను. ఇప్పు డా ఉద్దేశం మార్చుకున్నాను. ఎక్కడైనా, ఎవరి చేతనైనా చేయించు నాయనా! మానకు. నేను అంబ ఉపాసకుణ్ణి! ఆవిడ పట్ల నాకు అంతులేని విశ్వాసం!" అన్నాడు.

"ఎంతవుతుం దండీ?" అనడిగాడు మూర్తి.

"ఇంత అనేముంది నాయనా? శక్తి ఉన్నంత" అన్నాడు అవధాని.

"ఇదేదో జమీందారీ బేరంలా ఉంది" అన్నాడు వాను.

మూర్తి రెండు నిముషాలు ఆలోచించి - "వానూ! ఓ ఇరవై ఇలా ఇవ్వరా?" అన్నాడు

వాను మారుమాట చెప్పకుండా రెండు పదులు తీసి మూర్తి చేతి కిచ్చాడు. తన దగ్గరున్న అయిదు కూడా కలిపి పాతిక రూపాయలు అవధాని చేతుల్లో పెట్టి - "అవధానిగారూ! ఆ పూజ లేవో నా పేరుమీద మీరే చేసెయ్యండి" అన్నాడు మూర్తి.

అవధాని, అతని వివరాలు అడిగి చిన్న పాకెట్ నోట్ బుక్‌లో రాసుకుని, తన ఇంటి చిరునామా ఓ కాగితంమీద రాసి మూర్తి చేతికి అందించి - "నాయనా మూర్తీ! నువ్వు నామీ దుంచిన విశ్వాసానికి సంతోషిస్తున్నాను. ముక్కూ, మొహం తెలీని వాడికి డబ్బిచ్చానని బాధపడకు. ప్రభుత్వ వ్యాపార సంస్థలుగా మారిపోతున్న మన దేవాలయాల్లో జీతాలు తీసుకుని పరిమిత కాలాల్లో పూజలు చేస్తూ పొట్ట పోసుకుంటున్న అభాగ్య పూజారిని కాదు నేను. స్వేచ్ఛాజీవిని. నేను నేర్చిన జ్యోతిష, సంఖ్యా శాస్త్రాలు నాకు కొంతవరకు జీవనోపాధికి ఆధారాలని ఒప్పుకుంటాను. కాని అంబ ఉపాసన నా ప్రవృత్తి నాయనా! ఆ పవిత్ర కార్యాన్ని వ్యాపారం చెయ్యలేను నేను. అంత పాపాని కొడిగట్టే నీచుణ్ణి మాత్రం కాను. వచ్చే శుక్రవారం ఉదయం తప్పకుండా రా నాయనా!" అన్నాడు గంభీరంగా.

"రాగలిగితే ఉదయం వస్తానండీ! తప్పితే సాయంత్రం తప్పకుండా వస్తాను. మీరు పూజ మాత్రం కానివ్వండి" అన్నాడు మూర్తి.

అవధాని సెలవు తీసుకుని మత్తేభంలా సాగిపోయాడు. కొద్ది క్షణాల్లోనే జనంలో కలిసిపోయాడు.

వాను ఏదో అనబోయాడు.

"నువ్వేం చెప్పదలుచుకున్నావో నాకు తెలుసురా వానూ! కాని నా మా టొకటి విను. ఆయన నన్ను మోసం చేసినా బాధ లేదు. ఈ డబ్బు ఆయన ఇబ్బంది తీరిస్తే నా కదే చాలు" అన్నాడు మూర్తి.

** ** **

ఆఫీసులోంచి బయటికి వచ్చిన మూర్తికి గేట్లోనే ఎదురయ్యాడు వాను.

"లోపలికి రాకుండా ఇక్కడే ఉండిపోయావేం?" అనడిగాడు మూర్తి.

"అయిదు దాటిపోయిందిగా! ఎలాగూ వస్తావు గదాని నిలబడ్డాను!" అన్నాడు వాను.

ఇద్దరూ నడవసాగారు.

"ఈవేళ శుక్రవారం. గుర్తుందా?" అడిగాడు వాను.

"ఏం? అలా అడుగుతున్నావ్? ఏవిట్రా శుక్రవారం ప్రత్యేకత?" అన్నాడు మూర్తి.

"అవధాని రమ్మన్నది ఈ రోజే! మరిచిపోయిన ట్లున్నావ్!" అన్నాడు వాను.

మూర్తికి ఆ సంగతి వాను చెప్పేదాకా గుర్తు రాలేదు. అతను అవధాని సంగతి ఆ మర్నాడే మరిచిపోయాడు. భార్య అనారోగ్యం, డబ్బు ఇబ్బందులూ అతన్ని చాలా ఒత్తిళ్ళకి గురి చెయ్యడమే అందుకు కారణం.

"నా కన్నా నువ్వే ఎక్కువగా గుర్తుంచుకున్నావురా అవధానిని" అన్నాడు.

"అవును. గుర్తుంచుకున్నాను. అవధాని లాంటి పరాన్నభుక్కులు, చదువుకున్న నీలాంటి వాళ్ళని కూడా ఎలా బురిడీ కొట్టిస్తారో గ్రహించినప్పుడు నీ ఫీలింగ్స్ చూడాలని నా కోరికరా" అన్నాడు వాను కసిగా.

మూర్తి నిట్టూర్పు విడిచాడు. "ఆయన కచ్చితంగా మోసం చేస్తాడనేనా నీ నమ్మకం?" అనడిగాడు.

తల ఊపాడు వాను.

"ఒకవేళ అదే జరిగితే బాధపడాల్సింది నేను. మధ్యన నువ్వెందుకు బుర్ర బాదుకోవటం? పోయేది నా డబ్బేగా!" అన్నాడు మూర్తి.

"ఎవరి డబ్బు పోయిం దన్నది కాదురా నా తపన. మనిషిలోని మూఢవిశ్వాసాలను అవధాని వంటి సో కాల్డు జ్యోతిష్కులు, పూజారులు, పండితులు ఎలా డబ్బుగా మార్చుకుంటున్నారో నువ్వు ప్రత్యక్షంగా చూడాలని. అప్పటికైనా నీలో మా ర్పొస్తుందన్న ఆశ!" అన్నాడు వాను.

[ముగింపు వచ్చే సంచికలో]